సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 20, ఫిబ్రవరి 2025 పేజీలు - 8

# భక్తాంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియాలో శ్రీ స్వయంభు భక్తాంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా బుధవారం బ్రహ్మశ్రీ నందివెలుగు శ్రీ బాలాజీ గురుకుల్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. సాయంత్రం అంకుల్ అర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు మేడేపల్లి మోహన్ రావు, ప్రముఖ పారిశ్మకవేత్త చిట్టిపోలు యాదగిరి, పుర ప్రముఖులు కాకునూరి నారాయణ గౌడ్, మలిగిరెడ్డి లింగారెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, కార్యదర్శి సుధాకర్ రెడ్డి, కోశాధికారి రేపాల వెంకన్న, పేలపుడి బాలకృష్ణ, వీరమల్ల శ్రీనివాస్, గౌని రాజా రమేష్ యాదవ్, చింతల చంద్రారెడ్డి, ఆంజనేయులు, చంద్రశేఖర్. వడ్డే సతీష్ రెడ్డి, పాండు నాయక్. వీరమల్ల కృష్ణయ్య. లింగయ్య, భాస్కర్ రెడ్డి. దామోదర్, శ్రీనివాస్. పూజారులు రమణాచార్యులు. వెంకటాచార్యులు, భీష్మాచారి, మనోజ్ పాండే తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ఉమ్మడి నల్లగొండ జిల్లాను విస్మరించారు

- ఉమ్మడి జిల్లాలో 11చోట్ల బిఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయింది
- పెద్దగట్టు అభివృద్ధి కోసం 60 కోట్లు కేటాయించి ఘాట్ రోడ్డు నిర్మాణం చేస్తాం
- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో రెండు లక్షల కోట్ల రూపాయల అవినీతి జరిగింది
- పెద్దగట్టు జాతరకు విచ్చేసిన రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- ఘనంగా స్వాగంత పలికిన సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు



చివ్వెంల, మేజర్‌న్యూస్ : పెద్దగట్టు శ్రీలింగమంతుల స్వామి ఆలయం అభివృద్ధికి 60 కోట్లు కేటాయించి ఆలయం వద్ద ఘాట్ రోడ్డు నిర్మాణంతోపాటు గెస్ట్‌హౌస్ నిర్మాణం చేస్తామని, నిత్యం వచ్చే భక్తులకు గుడి వద్ద వసతి సౌకర్యం కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పదేండ్ల పాలనలో కేసీఆర్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధిని విస్మరించారని అందుకే 11 చోట్ల అసెంబ్లీ స్థానాలలో డిపాజిట్‌లు కోల్పోయిందని విమర్శించారు. సూర్యాపేట అసెంబ్లీ నియోజక వర్గంలో డబ్బులు పంచి జగదీష్ రెడ్డి కొద్ది మెజార్టీతో విజయం సాధించారని మంత్రి ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన ఆలేరు, నకిరేకల్, మిర్యాలగూడ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డిలతో కలిసి దురాజుపల్లి పెద్దగట్టు ఆలయాన్ని సందర్శించి స్వామి వారి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, ఆలయ చైర్మన్ నర్సయ్య యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి హయాంలో ఎస్ఆర్ఎస్‌పి కాలువలు తవ్వారని అన్నారు. ఎల్ఎస్‌బిసి సొరంగం పనులను గత పేదండ్ల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్ఎల్‌బిసి సొరంగం పనులు తిరిగి ప్రారంభించామని అన్నారు. శ్రీశైలం ఎడమ కాలువ సొరంగం పనులు పూర్తిచేసి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలు తీసుకుని వచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో రెండు లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడినారని, మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోయి, నీరు వదిలే పరిస్థితి లేదని ఆయన ఆరోపించారు. ఆంధ్రలో నష్టం జరుగుతుందని తెలిసినప్పటికి తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని, ఎన్ని అవరోధాలు ఎదురైనప్పటికి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కట్టుబడి పనిచేశారని అన్నారు. కల్వకుంట్ల కవిత అధికారంలో ఉన్న పదేండ్ల కాలంలో ఎప్పుడూ పెద్దగట్టు జాతరకు రాలేదని, ఇప్పుడు వచ్చి పసలేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి బలమైన క్యాడర్ వుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇరవై ఏళ్ల పాటు అధికారంలో ఉంటుందని ఆయన జోస్యం చెప్పారు. కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రములో బిజెపికి ఓట్లు గానీ సీట్లుగాని వచ్చే పరిస్థితిలేదన్నారు. తమ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ అందరి పండుగలను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు మంచి పౌష్టికాహారం తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి






**నల్గొండ జిల్లా బ్యూరో**

ఆడపిల్లలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండేందుకు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో-బేటి పడావో కార్యక్రమం కింద కౌమార బాలికలకు ఉద్దేశించి రుతుస్రావం, వ్యక్తిగత శ్రద్ధ అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆడవారి ఆరోగ్యానికి రుతుక్రమం అనేది చాలా ముఖ్యమని, ఆడవారు ఆరోగ్యంగా ఉంటేనే ఎదుగుదల సాధ్యమవుతుందని అన్నారు. ఆడవారూ తీసుకునే పౌష్టికాహారం, ఆరోగ్యం పైనే రుతుస్రావం పునరుత్పత్తి ఆధారపడి ఉంటాయని, అందువల్ల దీనిని దృష్టిలో ఉంచుకుని మంచి పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. కౌమార బాలికలు జంక్ ఫుడ్, చిరుధాన్యాల వంటివి తినవద్దని చెప్పారు. ఆడవారు మగవారి కన్నా తక్కువ అనే భావాన్ని వదిలేయాలని, ఆడవారు దేనిలోనూ తక్కువ కాదని ఆమె తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, సిడిపివోలు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు చేపట్టండి

## అధికారులు నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

సూర్యాపేట రూరల్, మేజర్‌న్యూస్ : జిల్లాలోని వచ్చే మూడు మాసాల్లో ఎక్కడ కూడా నీటి ఎద్దడి సమస్యలు రాకుండా పక్కా ప్రణాళికతో నీటిఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఇమాంపేటలోని మిషన్‌భగీరథ నీటిశుద్ధి 95 ఎంఎల్‌డి కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు దిశానిర్ధేశం చేశారు. నీటిశుద్ధి కేంద్రం పరిధిలోని రెండు మున్సిపాలిటిలు సూర్యాపేట, కోదాడ అలాగే మండలాలు చిలుకూరు కింద 19 గ్రామాలు, కోదాడ కింద 24, అనంతగిరి కింద 24, మునగాల కింద 32, నడిగూడెం కింద 17, పెన్‌పహాడ్ 54 గ్రామాలు అదేవిధంగా సూర్యాపేట పరిధిలోని 15 గ్రామీణ ఆవాసాలు, 4 విలీన ఆవాసాలకు మిషన్‌భగీరథ త్రాగునీటి సరఫరా వేసవిలో నిరంతరం జరగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిషన్‌భగీరథ ఈఈ అరుణకార్ రెడ్డి, గ్రిడ్ ఈఈ శ్రీనివాస్‌రావు, ఇంట్రా డిపిఓ నారాయణరెడ్డి, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, మిషన్ భగీరథ డిఈ రాజేందర్ పాండు తదితరులు పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ హయాంలోనే పెద్దగట్టు ప్రాంత అభివృద్ధి : ఎమ్మెల్సీ కవిత

వివరాలు 8లో

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన ఆశాపోగు నర్సింహ (28) గతకొన్ని రోజులుగా కిడ్నీ సమస్యతో భాదపడుతూ బుధవారము మరణించాడు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు మాజీ సర్పంచ్ బండి కృష్ణ రూ.5000లు, దిరావత్ వెంకటేష్ నాయక్ రూ.10000ల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలోమాజీ వార్డ్ సభ్యులు దరావత్ రవినాయక్, గుగులోతు సంతోష్ నాయక్, దిరావత్ పరమేష్ నాయక్, యూత్ నాయకులు గుగులోతు మహిపాల్ నాయక్, దిరావత్ మహేందర్ నాయక్, దిరావత్ భూపాల్ నాయక్, గుగులోతు లక్ష్మణ్ నాయక్, ఇస్లావత్ అర్జున్‌నాయక్, దరావత్ ప్రవీణ్ నాయక్ పాల్గొన్నారు.

## పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో శృంగేరి పీఠం వేద పండితులతో

# నవ చండి హోమం పారాయణం

**- చైర్మన్ కొల్లూరి రాజు**



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర ఆలయంలో శృంగేరి పీఠం కర్ణాటక చెందిన వేద పండితులు సునీల్ కంటి శర్మ వారి బృందం చేతులమీదుగా నవ చండీ హోమం పారాయణం ఘనంగా నిర్వహించడం జరిగింది. పట్టణంలోని ఇందిరానగర్ కు చెందిన జాలిగం మౌనిక విగ్నేష్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దైవ కార్య సోమేశ్వర ఆలయ చైర్మన్ శ్రీ కొల్లూరి రాజు పర్యవేక్షణలో జరిగింది. లోక కళ్యాణార్ధం భువనగిరి పట్టణ సుభిక్షం కోసం నిర్వహించిన ఈ నవ చండీ హోమం పారాయణంలో కర్ణాటక రాష్ట్రంలోని శృంగేరి పీఠానికి చెందిన వేద పండితులు పాల్గొని వేదమంత్రోచరణలతో ప్రత్యేక పూజలు మంత్రాలతో జపాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు జాలిగం మౌనిక విగ్నేష్‌లు మాట్లాడుతూ భువనగిరి పట్టణ సుభిక్షం కోసం లోకకళ్యాణార్థం కోసం ఈ మహోత్కార కార్యక్రమం దైవకార్యం నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామని కర్ణాటక రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక శృంగేరి పీఠం వారు వారి విలువైన సమయాన్ని భువనగిరి పట్టణానికి ఇచ్చి ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామని, పచ్చల కట్ట సోమేశ్వరుని ఆశీస్సులతో బోనగిరి పట్టణం అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలతో వెలుగొందాలని ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన పచ్చులకట్ట సోమేశ్వర ఆలయ చైర్మన్ మరియు సభ్యులు సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ మాజీ మున్సిపల్ చైర్మన్లు బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, దేవరకొండ నరసింహ చారి, భాషబోయున రాజేష్, రత్తపురం శ్రీశైలం, వడిచర్ల శరత్, దర్గాయి దేవేందర్, గాలిగం శివ, కిషోర్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ గౌస్ కుటుంబానికి 5000 రూ.ఆర్థిక సహాయం

## అందజేసిన టిజేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్



భువనగిరి, మేజర్‌న్యూస్ : రామన్నపేట మండలానికి చెందిన రిపోర్టర్ మొహమ్మద్ గౌస్ ఇటీవల గుండెపోటుతో మరణించిన సందర్భంగా బుధవారం వారి ఇంటికి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబాతో కలిసి వారి కుటుంబ సభ్యులను పలువురు జర్నలిస్టులు పరమార్శించి, మనోధైర్యాన్ని కల్పిస్తూ 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని, రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్ట్ కుటుంబాన్ని ఆదుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎటల్లి శ్రీనివాస్, కుకుడాలా మహేందర్ రెడ్డి, లవణం ఉపేందర్, బత్తుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లే లక్ష్యంగా పనిచేయాలి

## బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పగిల్ల సతీష్



మునుగోడు, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లే లక్ష్యంగా పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పగిల్ల సతీష్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను కోరారు. బుదవారం మండలంలోని చల్మెడ గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ నిర్మాణంపై కార్యకర్తలకు దిశా నిర్దేశనం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అదేశానుసారం భవిష్యత్తులో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలను ఆమాలు చేయాలని ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు పార్టీ కోసం క్రమశిక్షణగా సైనికులుగా పనిచేయాలన్నారు. గ్రామంలో డ్రైనేజీ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని రోడ్డు నిర్మాణం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మాణం చేయాలని యువజన ప్రజా సంఘాలకు భవనాలు నిర్మాణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వనం అశోక్, గాదపాక సుధాకర్,వీరమల్ల యాదయ్య, శ్రీశైలం, పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా నిలిపివేత

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా నేడు గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆరెగూడెం, కొండగడప, మోత్కూర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ ప్రభాకర్ రెడ్డి బుధవారం తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

## కొంపల్లి శ్రీపార్వతీ రామలింగేశ్వర స్వామి

# వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**- రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేదిరే విజయేందర్ రెడ్డి**



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి గ్రామంలో ఈ నెల 26 నుంచి ప్రారంభమయ్యే శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల (జాతర) పోస్టర్‌ను బుదవారం ఆలయ కమిటీ చైర్మన్ వేదిరే విజయేందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఈ నెల 26న మహాశివ రాత్రి జాగరణతో జాతర ప్రారంభం అవుతుందన్నారు. ఈ నెల 28న శుక్రవారం రాత్రి స్వామి అమ్మవారి కళ్యాణ తలంబ్రాలు నిర్వహించబడుతుందన్నారు. మార్చి 2వ తేదీ ఆదివారం ఉదయం 6:30 గంటలకు అగ్నిగుండాలు, పెద్ద రథం, గ్రామ పర్యటన ఊరేగింపుతో స్వామి వారి ఘట్టం ముగుస్తుంది అన్నారు. కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మూర్తం దర్శించి, మనసారా ధ్యానించి, అనుగ్రహం పొందాలని కోరారు.ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో మాజీ సర్పంచ్ లు జాల వెంకటేశ్వర్లు, బోయపర్తి లింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దాం యాదయ్య, భాజ మనోజ్ కుమార్, మోగుదాల శంభు, జీడిమెట్ల యాదయ్య, సూర శంకర్, వడ్డెపల్లి దుర్గాప్రసాద్, మోగుదాల వసంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

కోదాడ, మేజర్‌న్యూస్ : ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ గత 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న మాదిగలను గుర్తించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుకూలంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ అమలు చేసి మాదిగ జాతిలో వెలుగులు నింపిందని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ తెలిపారు. వర్గీకరణ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా మంత్రి, కమిషన్ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీ కి బుధవారం పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్గీకరణ పేరిట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటు బ్యాంకు రాజకీయాలు చేయకుండా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కమిషన్ చైర్మన్గా నియమించి సామాజిక స్ఫూర్తితో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్లు అన్ని కులాలకు అందించాలని ఆలోచించి మాదిగ, మాదిగ ఉప కులాలకు మేలు జరిగేలా ప్రభుత్వం వర్గీకరణ చేసి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. మాదిగలు కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బాణాల అబ్రహం, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి స్వామి, సీనియర్ నాయకులు ఏర్పుల శ్రావణ్, నియోజకవర్గ నాయకులు పిడమర్తి బాబురావు, సోమ పంగు శ్రీను, చంటి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# బైక్ పై వచ్చి రెండు లక్షలు చోరీ



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియాలో బుధవారం ఉదయం 11:30 గంటల సమయంలో పెద్దవూర మండలం తెప్పలమడుగు గ్రామానికి చెందిన కొండల్ అనే వ్యక్తి హాలియా పట్టణంలోని ఎస్‌బిఐ బ్యాంకుకు వచ్చి 2 లక్షల రూపాయలు డ్రా చేసుకొని. తన బైక్ ముందు కవర్‌లో పెట్టుకుని దేవరకొండ రోడ్‌లోని వెంకటేశ్వర ఫెర్టిలైజర్ షాప్ వద్దకు వెళ్లి వచ్చే సరికి గుర్తు తెలియని వ్యక్తులు బ్లాక్, రెడ్ కలర్ పల్సర్ బైక్ మీద వచ్చి రెండు లక్షల రూపాయలు దొంగతనం చేసుకొని సాగర్ వైపు పారిపోయినారు. హాలియా పోలీసులు. కొండల్ యొక్క పిర్యాదు పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నేరడుగోమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగోమ్ము మండల పరిధిలోని కేతేపల్లి గ్రామానికి చెందిన కేతావత్ లక్ష్మీ - శంకర్ నాయక్‌ల కుమార్తె (కల్పన )వివాహా మహోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం దేవరకొండలోని ముదిగొండ రోడ్డు సాయి రమ్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహా మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 14 సెల్ ఫోన్లను రికవరీ

## బాధితులకు అందజేసిన నలగొండ రూరల్ పోలీసులు



నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : సెల్‌ఫోన్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సైదా బాబు కోరారు. నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో సెల్ ఫోన్లను పోగొట్టుకున్న 14 మంది బాధితులకు మంగళవారం వారి ఫోన్లను అందజేసినట్లు ఆయన తెలిపారు భద్రత విషయంలో పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు. ఇటీవల కాలంలోయువత సెల్ ఫోన్‌లో లోన్ యాప్స్ ద్వారా రుణాలు పొంది వాటిని తల్లిదండ్రులకు చెప్పకుండా తీర్చలేక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు జరుగుతున్నాయని ఇలాంటి విషయాల పట్ల తమ పిల్లలు ఏ విధంగా ఉపయోగిస్తున్నారో తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శేఖర్ మహిళా హెడ్ కానిస్టేబుల్ రేవతి బాధితులు ముదిరెడ్డి సునీత పాలడుగు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# పంటలు ఎండుతున్నా పారని ఎస్సారెస్పీ జలాలు..

## ఆందోళనలో రైతులు..

## చివరి ఆయకట్టు వరకు సాగు నీటిని అందించాలని ధర్నా..



నూతనకల్, మేజర్‌న్యూస్ : పంటలు ఎండుతున్నా ఎస్సారెస్పీ జలాలు రాకపోవడంతో మండల రైతులు ఆందోళన చెందుతున్నారు. వేసవిలో వరి పంట వేసిన రైతులు ఎక్కువ శాతం ఎస్సారెస్పీ కాలువ నీటిపై ఆధారపడి యాసంగి వరి సాగు చేస్తారు.కాగా ప్రతి సంవత్సరం ఎస్ఆర్ఎస్పి జలాలు పంట పూర్తయ్యే వరకు వచ్చేవి. ఈ సంవత్సరం పంట పొట్ట దశలో ఉన్నప్పుడే నీరు రాకపోవడంతో పంట పొలాలు ఎండుతున్నాయని రైతులు బుధవారం ఎర్రపహాడ్ ఎక్స్ రోడ్డు వద్ద సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగి పంటకు ఎక్కువగా ఎస్సారెస్పీ నీటిపై ఆధారపడి పంట సేద్యం చేయడం జరుగుతుందని, మండలానికి వచ్చే ఎస్సారెస్పీ నీళ్లు అందకపోవడంతో పాటు ఉన్న బోర్లు,బావులు ఎండిపోయి నీళ్ల సరిగ్గా రాకపోవడంతో పొట్టకు వచ్చిన వరి పంట ఎండిపోతుందని తమ గోడును వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి వెంటనే ఎస్సారెస్పీ నీటిని పూర్తిస్థాయిలో అందించాలని చివరి ఆయకట్టు వరకు అందేలా తగిన జాగ్రత్తలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మద్ది సంజీవరెడ్డి,దేవిరెడ్డి మల్లారెడ్డి, బయ్య ముత్యాలు, సాభాధి మల్లారెడ్డి, బద్దం లింగారెడ్డి, బయ్య అశోక్,జక్కుల వెంకన్న,సై రెడ్డి వీరారెడ్డి, ఆకుల సతీష్, యాస సూరారెడ్డి, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎండుతున్న పంట పొలాలను కాపాడేందుకు ఎస్సారెస్పీ జలాలు

## ఎమ్మెల్యే మందుల సామేల్



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఎండుతున్న పంట పొలాలను కాపాడేందుకే ఎస్సారెస్పీ జలాలు విడుదల చేయడం జరిగిందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ బుధవారం పేర్కొన్నారు. గతంలో 69,71 డిబిఎం కాలువల ద్వారా 1000 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేయడం జరిగిందని నేడు చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు 1600 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఏ ఒక్క రైతు పంట పొలాలు ఎండిపోకూడదని, చివరి ఎకరా భూమి వరకు నీరందేలా అధికారులు జాగ్రత్తలు వహించాలని ఆదేశించారు. రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరు సమృద్ధిగా అందించబడుతుందని వారు తెలిపారు. రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.

# బహిరంగ సభను విజయవంతం చేయాలి

నూతనకల్, మేజర్‌న్యూస్ : నేడు హైదరాబాదులో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, సహాయ కార్యదర్శి దేశోజు మధులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో



పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తానని చెప్పి సంవత్సరం పూర్తయిన అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు.రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేడు హైదరాబాద్‌లో నిర్వహించే బహిరంగ సభ ప్రదర్శనకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, యువకులు, కార్మికులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముప్పాని సుదర్శన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, దగ్గుల మల్లయ్య, గడ్డం శీను, ఉప్పుల మణి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపకార వేతనముల కొరకు దరఖాస్తుల స్వీకరణ

నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి అనుమతి పొందిన పాఠశాలల్లో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న దివ్యాంగుల విద్యార్థుల నుండి (అంద, మధిర, మానసిక, శారీరక దివ్యాంగులు) ఉపకార వేతనముల కొరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మహిళా శిశు వయోవృద్ధులు దివ్యాంగులు సంక్షేమ శాఖ నల్గొండ జిల్లా అధికారి కే కృష్ణవేణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఉపకార వేతనముల కొరకుదరఖాస్తు చేసుకొనే విద్యార్థులు వికలాంగులు అయినట్లయితే డాక్టరు దృవీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రము, రెండు పాస్ ఫోటోలు కుల ధ్రువీకరణ పత్రము, ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మార్కుల జాబితా పత్రము, పాఠశాల యొక్క బ్యాంకు నెంబర్ గల పాస్బుక్ మొదటి పేజీ జిరాక్స్ పత్రాలు జతపరిచి మార్చి నెల 31 వ తారీకు సాయంత్రం ఐదు గంటల లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని సంబంధిత ప్రధాన ఉపాధ్యాయుల నుండి సిఫారసు చేయబడిన కాపీలను నల్లగొండలో గల మహిళా శిశు వయోవృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు. జిల్లాలోని దివ్యాంగుల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉపకార వేతనాలు పొందాలని అన్నారు.

# వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

## తహసిల్దార్ శ్రీనివాసరావు

నూతనకల్, మేజర్‌న్యూస్ : వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల తహసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులకు ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఎస్సారెస్పీ కెనాల్ (69 డిబిఎం) నుండి రైతుల వ్యవసాయం కోసం విడుదల చేసిన నీటిని చివరి ఆయకట్టు వరకు అందించే దిశగా, మిషన్ భగీరథ ద్వారా, రాబోయే వేసవికాలంలో త్రాగు నీటిని ప్రతి గ్రామంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అందించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా వస్తున్న నీటిని చివరి ఆయకట్టు వరకు అందించాలని, కొంతమంది రైతులు కాలువలకు అక్రమంగా అడ్డుకట్ట వేయడం, తూములను మూయడం వంటి పనులు చేస్తున్నారని అలాంటివి జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారుల మాటలు వినకుండా అక్రమంగా తూములను మూయడం, ఇరిగేషన్ కాలువలను త్రవ్వి సాగునీటిని మరలించడం వంటి పనులు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ, ఇన్చార్జ్ ఎంపీడీవో, అగ్రికల్చర్ ఆఫీసర్,పోలీస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# పేరుకేమో ఫ్యాక్టరీ.. లోపల అక్రమ దందాలు !

**- ఫ్యాక్టరీ నిర్మిస్తామని, ఉద్యోగాలు ఇస్తామని భూములు కొనుగోలు**

**- అనుమతి లేని క్రషర్, బాంబుల మోతతో దద్దరిల్లుతున్న నివాస గృహాలు**








రాజాపేట, మేజర్‌న్యూస్ : ఫ్యాక్టరీ వస్తే మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి అని అశోతో తక్కువ ధరకు అయినా భూములు అమ్మేసారు,యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం చల్లూరు గ్రామ శివారులోని తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామ రైతులు.కానీ కాసులకు కక్కుర్తి పడ్డారేమో భూములు కొనుగోలు చేసిన యజమానులు ప్లాట్ల,క్రాషర్ దందాలు చేస్తూ రైతుల నోట్లో మట్టి కొడుతున్నారు. వివరలోకి వెళితే యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట, తుర్కపల్లి మండలాల శివారు హద్దులలో ఎక్సప్లోసీవ్ కంపెనీ నిర్మిస్తామని మీ పిల్లలకు జాబ్ లు ఇస్తామని హామీ ఇచ్చి తక్కువ ధరలో వందల ఎకరాల భూములు కొనుగోలు చేశారు.కాసులకు కక్కుర్తి పడ్డ ఆ యాజమాన్యం కాస్త ఆ భూములన్నీ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ యాదగిరిగుట్ట దేవస్థానం ఇదిగో ఇక్కడే..ట్రిపుల్ ఆర్ కూడా ఇక్కడే అని చూపిస్తూ డబ్బులు దండుకుంటున్నారు .మరి అక్కడ ప్రభుత్వ భూములు, సీలింగ్ భూములు,లవని భూములు కూడా కబ్జాకి గురైనట్టు వినికిడి. ఆది చాలదు అన్నట్టు క్రాషర్ ఏర్పాటు చెసి గుట్టలను పిండి పిప్పి చేస్తున్నారు. దానికి తోడు బాంబుల మొతలు.పక్కనే ఉన్న దత్తాయిపల్లి గ్రామ నివాస గృహాలు బీటలు వారుతున్నాయి. ప్రజలు రాత్రి సమయం లో కూడా నిద్ర పోవాలి అంటే భయబ్రాంతులకు గురవుతున్నారు ఏ సమయం లో బాంబులు పేలుతాయో వారి నివాస గృహాలు ఉంటాయో కూలిపోతాయో అని,ఇంత జరుతున్న కూడా అధికారులు ఏమి పట్టనట్టు వివరిస్తున్న తీరుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# మిర్చి రైతుల కడుపుకొడుతున్న ప్రభుత్వాలు

దామరచర్ల,మేజర్‌న్యూస్ః మిర్చి పంటకు రేటు లేకుండా రైతులకు అన్యాయం చేస్తూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి రైతుల కడుపు కొడుతు న్నాయని రైతు సంఘం జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కల్లేపల్లి, గాంధీనగర్ గ్రామాలలో ఆయన మిర్చిపంటను పరిశీలించి



రైతులతో మాట్లాడారు. రాష్ట్రంలో రైతులు పండించిన మిర్చి ధర దారుణంగా పడిపోతున్న దన్నారు. క్వింటాల్‌కు గత సంవత్సరం రూ.25వేలు ఉంటున్న పరిస్థితి నుండి రూ.12వేలు తగ్గించి ప్రభుత్వాలు రైతులకు గిట్టుబాటు ధర లేకుండా చేస్తున్నారన్నారు. ఫలితంగా మిర్చి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మిర్చి మార్కెట్ ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయడంతో పాటు మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో మిరప పంటకు క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ.15వేలు ఇస్తామని ప్రకటించారని ఆయన గుర్తుచేశారు. ఒక వైపు వ్యవసాయ ఖర్చులు పెరిగి దిగుబడులు తగ్గాయి అన్నారు. రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ జోక్యం చేసుకుని క్వింటాల్‌కు రూ.25వేలు ధర ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు నష్టపోకుండా చూడాలన్నారు.కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్,వినోద్‌నాయక్, ఎర్ర నాయక్, దయానంద్, మాలు నాయక్,సైదా,సక్రు,మంగ్యా,శ్రీను పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డిని కలిసిన కోదాడ బిజెపి నాయకులు



కోదాడ, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షురాలుగా నియమితులైన శ్రీలత రెడ్డిని బుధవారం నేరేడుచర్ల అనేవాసంలో కోదాడ బిజెపి నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. శ్రీలత రెడ్డి సారథ్యంలో జిల్లాల బిజెపి బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం శ్రీలత రెడ్డిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోలిశెట్టి కృష్ణయ్య, సాతులూరి హనుమంతరావు, అక్కిరాజు యశ్వంత్, గోదేసు లక్ష్మణ్, రవి పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీల నియామకం



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండలం పరిధిలోని గణపవరం, కొక్కిరేణి, తిమ్మారెడ్డిగూడెం, గ్రామాలలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను, కార్యదర్శులను గ్రామంలో పార్టీ అధ్యక్షులు, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గణపవరం యూత్ అధ్యక్షుడిగా మేడం దుర్గాప్రసాద్, కార్యదర్శిగా పచ్చిపాల నాగరాజు, కొక్కిరేణి యూత్ అధ్యక్షుడిగా పిల్లి నరేష్, కార్యదర్శిగా కామల్ల పవన్, తిమ్మారెడ్డి గూడెం యూత్ అధ్యక్షుడిగా కోచర్ల భారత్ బాబు, కార్యదర్శిగా తిమ్మారెడ్డి మధుసూదన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి మునగాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తక్కెలపాటి సాయి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర యూత్ కమిటీ పిలుపుమేరకు స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి ఆదేశానుసారం, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి సూచనల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో యువజన కమిటీలను నియమించనున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్ష కార్యదర్శులకు, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసే ప్రజలకు తీసుకువెళ్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థలను గెలుచుకొని కోదాడ శాసనసభ్యురాలు నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి కానుకగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు అమరబోయిన మట్టయ్య, కాలే సామెల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోటు అశోక్, పిఎసిఎస్ డైరెక్టర్ పచ్చిపాల శ్రీను, బూసిపల్లి శ్రీనివాస్ రెడ్డి, సూరేపల్లి రమేష్ వజన నాయకులు షేక్ పాషా, మునగలేటి వీరబాబు, పచ్చిపాల నవీన్ పాల్గొన్నారు.

# అన్న వితరణ కార్యక్రమం



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ముకుందా పురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో హైదరాబాద్ నగరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బాచుపల్లి గ్రామానికి చెందిన గాదె శ్రీనివాసరెడ్డి. నెల మాసికం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు భార్య గాదె రమాదేవి కుమార్తె మాళవికలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మండల పరిధిలోని నరసింహపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వారి కుటుంబ సభ్యులు భార్య రమాదేవి, కూతురు మాళవికకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెర్వుపల్లి నాగేశ్వరరావు, ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి

**బాలల హక్కుల కమిషన్ సభ్యులు అంజన్ రావు**



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : విద్యార్థి దశలోనే ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ దిశగా సాధన చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు పొనుగోటి అంజన్ రావు అన్నారు. బుధవారం ఆయన మండలంలోని పలు పాఠశాలను సందర్శించి మాట్లాడారు. కష్టపడి చదివితే ఉన్నతమైన జీవితాన్ని పొందవచ్చునని విద్యార్థులకు సూచించారు. వచ్చేనెల 10వ తరగతి విద్యార్థులకు ఫైనల్ ఎగ్జామ్ ఉన్న నేపథ్యంలో విద్యార్థులకు పలు సూచనలు చేశారు. టీవీ, సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి పుస్తకాలతో కుస్తీ పట్టాలని ఒత్తిడి లేకుండా సాధన చేస్తే మంచి ఫలితాలు పొందుతారని విద్యార్థులకు సూచించారు. మర్రిగూడ ఆదర్శ పాఠశాలను సందర్శించిన అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు మౌలిక సదుపాయాలను కల్పించే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీ పథకానికి శ్రీకారం చుట్టింది. నల్లగొండ జిల్లాలో ఎంపికైన మర్రిగూడ ఆదర్శ పాఠశాల అభివృద్ధి కొరకు మొదటి సంవత్సరానికి నాలుగు లక్షల 50వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే డబ్బులు పాఠశాల యాజమాన్యం సరైన సమయానికి రెస్పాండ్ అవ్వకపోవడంతో అవి లాప్స్ అవ్వడంపై అంజన్ రావు ప్రిన్సిపాల్ స్వరూప రాణిని ప్రశ్నించారు. వచ్చే సంవత్సరమైనా ఎటువంటి జాప్యం లేకుండా కేంద్ర ప్రభుత్వం నిధులతో పాఠశాలలో మౌలిక వసతులు కల్పించే విధంగా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అంజన్ రావు సూచించారు. పాఠశాల యాజమాన్య సమన్వయ లోపం ఆరోపణలు వినిపిస్తున్నాయని దానిని సరిచూసుకోవాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు.

# చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : చత్రపతి శివాజీ జయంతి వేడుకలను మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో యూత్ నాయకులు సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మండల వ్యాప్తంగా ఆయా యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిగాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ సమానత్వ భావాన్ని చాటి చెప్పిన హిందూ ధర్మ పరిరక్షకుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామ ప్రజలు భారీగా హాజరై శివాజీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**భువనగిరి :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం పట్టణంలో ని ఛత్రపతి శివాజీ



మహారాజ్ జయంతిని పురస్కరించుకొని విగ్రహానికి పులా వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య మాట్లాడుతూ మహారాష్ట్రలోని శివనేరి కోటలో ఫిబ్రవరి 19, 1630న జన్మించిన శివాజీ మరాఠా సైన్యాధ్యక్షుడు షాహాజీ భోంస్లే మరియు భక్త హిందువు అయిన జిజాబాయి కుమారుడు. శివాజీ యొక్క ప్రారంభ జీవితం బీజాపూర్ సుల్తానేట్, మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా అతని తండ్రి నిరంతర పోరాటాలతో గుర్తించబడింది. సవాళ్లు ఉన్నప్పటికీ, శివాజీ నైపుణ్యం కలిగిన యోధుడిగా, వ్యూహకర్తగా ఎదిగాడు. అతను 16 సంవత్సరాల వయస్సులో తన సైనిక కార్యకలాపాలను ప్రారంభించాడు, టోర్నా, పురందర్, కొండనాతో సహా అనేక కోటలను స్వాధీనం చేసుకున్నాడు. శివాజీ యొక్క సైనిక పరాక్రమం, గెరిల్లా యుద్ధం, మెరుపుదాడి వంటి వినూత్న వ్యూహాలు, బీజాపూర్ సుల్తానేట్ మరియు మొఘల్ సామ్రాజ్యంతో సహా అనేక శక్తివంతమైన శత్రువులను ఓడించడంలో అతనికి సహాయపడింది. అతని అత్యంత ముఖ్యమైన విజయాలలో ఒకటి ప్రతాప్‌గఢ్ యుద్ధం, అక్కడ అతను బీజాపూర్ జనరల్ అఫ్జల్ ఖాన్‌ను ఓడించాడు. శివాజీ నైపుణ్యం కలిగిన యోధుడు మాత్రమే కాదు, న్యాయమైన, న్యాయమైన పాలకుడు కూడా అతను సమర్థవంతమైన పరిపాలనా వ్యవస్థ, బలమైన, క్రమశిక్షణ కలిగిన సైన్యం, న్యాయమైన న్యాయ వ్యవస్థను సృష్టించడం వంటి అనేక సంస్కరణలను అమలు చేశాడు. అనేక సవాళ్లు, యుద్ధాలను ఎదుర్కొన్నప్పటికీ, శివాజీ ఏకీకృత, బలమైన భారతదేశం కోసం తన ఆదర్శాలు మరియు దృక్పథానికి కట్టుబడి ఉన్నాడు. అతను 1674లో మరాఠా సామ్రాజ్యానికి ఛత్రపతి (చక్రవర్తి)గా పట్టాభిషేకం చేయబడ్డాడు, ఏప్రిల్ 3, 1680న మరణించే ముందు ఆరు సంవత్సరాల పాటు పాలించాడు. శివాజీ వారసత్వం అతని సైనిక విజయాలను మించి విస్తరించింది. అణచివేత, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన వీరుడిగా అతను జ్ఞాపకం చేసుకున్నాడు, అతని జీవితం, ఆదర్శాలు భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, పిఎంసి రాష్ట్ర కన్వీనర్ సిర్పంగా శివలింగం, మాజీ కౌన్సిలర్ ఈరపక నర్సింహ, పడిగల ప్రదీప్, బాణోత్ భాస్కర్ నాయక్, డాకురి ప్రకాష్, పాశం శివనంద్, వద్దిగాళ్ల రాజు, బర్రె నరేష్, బట్టు మహేందర్, బర్రె బాబు తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూరు :** పరాయి పాలకులను తుద ముట్టించి అఖండ భారతావనికి తిరిగి



స్వరాజ్య పాలన సాధించిన ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతిని వివిధ పార్టీలు, సంఘాలు, అభిమానుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. శివాజీ అభిమానులు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున జై భవాని వీర శివాజీ అనే నినాదాలతో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంబోజు మహేందర్, బిళ్ళపాటి గోవర్ధన్ రెడ్డి, కోమటి మత్స్యగిరి, జంగ శ్రీను, చేడే చంద్రయ్య, కూరెళ్ళ కుమారస్వామి, చేతరాసి వెంకన్న, భాను, కనుకు రాజు, బయ్యని గిరిబాబు, చొల్లేటి నరేష్, పి.సంపత్, జనార్ధన్, శ్రవణ్, ప్రభాకర్, కళ్యాణ్, సాయి, శ్రీను, సైదులు, కన్నయ్య, చంద్రశేఖర్, సతీష్, ఫక్కీర్, సంతు, భూమయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో :** మండలంలోని అనాజిపురం గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో



చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా మాజీ అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు మధుసూదన్ యాదవ్, నాయకులు పోచం సోమయ్య, గుంటి సతీష్, మహేష్, వెంకన్న, గణేష్, మల్లేష్, సురేష్, అజయ్, మత్స్యగిరి, దశరథ తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో గిరిజనుల ఆరాధ్య





దైవమైన సంతు సేవాలాల్ మహారాజు186 వ జయంతి వేడుకను మండల గిరిజన నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మందుల సామెల్ హాజరై సేవాలాల్ మహారాజు చిత్రపటానికి పూలమాలవేసి గిరిజనులందరికీ శుభాకాంక్షలు తెలిపినాడు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ తుంగతుర్తి మండలంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో కూడిన సంతు సేవాలాల్ భవన నిర్మాణమును చేయబడతానని హామీనిచ్చినారు. సంతు సేవాలాల్ తన పుట్టుకతోనే సేవాగుణం కలిగినవాడని అతని అడుగుజాడలలో గిరిజనులు అంతా నడువాలని పిలుపునిచ్చారు. ఉపన్యాస అనంతరం గిరిజన నాయకులు ఎమ్మెల్యే మందుల సామెల్‌ను సాలువాతో సన్మానించినారు. ప్రారంభంలో గిరిజనులందరూ మెయిన్ రోడ్డు పై గల అంబేద్కర్ విగ్రహం నుండి సిరి ఫంక్షన హాలు వరకు గిరిజన మహిళలు కోలాటాలతో కూడిన నృత్యాలతో ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగర గోవర్ధన్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎమ్మార్వో ఎంపీడీవో, అంగోతు సోమ్లా నాయక్, గుగులోతు రాజారాం, గుగులోతు భాను, లకావత్ హేమ నాయక్, తదితర గిరిజన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**రాజపేట :** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు రాజపేట మండల



కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎస్సీ కాంప్లెక్స్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి నమస్కరించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ. చత్రపతి శివాజీ ధైర్య సాహసాలు యువతకు ఆదర్శం అని, వారు చూపిన మార్గంలో యువత నడవాలని అన్నారు. చత్రపతి శివాజీ తన ధీరత్వంతో, నియంతృత్వాన్ని ఎదిరించి, సామాజిక రాజ్య స్థాపనతో సబ్బండ వర్గాలకు పాలనలో భాగస్వామ్యం కల్పించిన మహారాజు అని అన్నారు.

**నూతనకల్ :** తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నిర్వహించిన శ్రీ




సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం బక్క హేమ్లా తండ గ్రామ పంచాయతీలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుగులోతు కృష్ణా నాయక్ ఆధ్వర్యంలో కోలాట బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పట్టణంలో నిర్వహించిన జయంతి ఉత్సవాల ర్యాలీలో మహిళలు చేసిన కోలాటం, నృత్యాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. గ్రామీణ ప్రాంత కళలను ప్రదర్శించిన శ్రీ దండు మైసమ్మ తల్లి, శ్రీ ఆంజనేయ కోలాట బృందం సభ్యులను తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికి మండలంలోని లంబాడి ఉత్సవ కమిటీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. సేవాలాల్ మహారాజ్‌కు నిర్వహించిన బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు శంకర్ నాయక్, లవకుశ నాయక్, రాజు నాయక్, దామోదర్ నాయక్, భాన్య నాయక్, వీరన్న నాయక్, జలంధర్ నాయక్, నాగు నాయక్, రవి నాయక్, రమేష్, వెంకన్న, సీతారాం నాయక్ పాల్గొన్నారు.

**కోదాడ :** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం కోదాడ





పట్టణంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శోభాయాత్ర ఘనం గా నిర్వహించారు. యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని చత్రపతి శివాజీ చిత్రపటాలతో పట్టణంలో నాగు బండి రామ్మూర్తి నగర్ నుంచి ఖమ్మం క్రాస్ రోడ్ వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శివాజీ ధైర్యం, వీరోచిత పోరాటం త్యాగాన్ని భారత జాతి మరువదని ఆయన స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ పట్టణ అధ్యక్షులు బసవోజు విజయ్, రచ్చ సతీష్, గణేష్, యాద నవీన్, తడక మల్ల ఉదయ్, రౌతు కళ్యాణ్, శ్రీహరి, వంశీకృష్ణ, అశోక్, గణేష్, కాళీ, బిజెపి నాయకులు కనగాల నారాయణ, నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య, సాతులూరి హనుమంతరావు, అక్కిరాజు యశ్వంత్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

**హాలియా :** చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా హాలియాలో శివాజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పిస్తున్న హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్ర శేఖర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



### మహా కుంభాభిషేక సంప్రోక్షణలో భాగంగా

# ఆలయంలో పర్వేక్షీకరణము, వాస్తు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం స్వస్తి శ్రీ క్రోధనామ సంవత్సర మాఘ బహుళ సప్తమి బుధవారం తేదీ 19-2-2025 నుండి మాఘ బహుళ దశమి ఆదివారం తేదీ 23-2-2025 వరకు శ్రీశ్రీశ్రీ మత్ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీమత్ వేద మార్గ ప్రతిష్టాపనా చార్య శ్రీ శ్రీ శ్రీ వానమామలై మఠం 31 వ మధుర కవి రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి సువర్ణ దివ్య విమాన రాజగోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహింపబడుచున్నవి. బుధవారం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీ స్వామివారి సువర్ణదీవ్య విమాన రాజగోపురం మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవములలో భాగంగా ఉదయం 7 గంటల 45 నిమిషాల నుండి భగవత్ అనుజ్ఞ స్వస్తివాచనము, శ్రీ విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనము, మృత్సం గ్రహణము, పర్యగ్నీ కరణము, తిరువీధి సేవ, యాగశాల ప్రవేశం, అఖండదీపారాధన, సంధ్యాంకురార్పణ, ద్వారతోరణ, ధ్వజకుంభారాధన, అగ్ని ప్రతిష్ట, నిత్య హెూమము, మూలమంత్ర, మూర్తి మంత్ర, హవనము, నిత్య పూర్ణాహుతి, నివేదన, నీరాజన, మంత్రపుష్పము శాత్తుమర్రై, తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమంలోను శ్రీ పాంచరాత్రాగమ శాస్త్రానుసారముగా శ్రీశ్రీశ్రీ వానమామలై మఠం 31వ మధురకవి రామానుజ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, యజ్ఞాచార్యులు, అర్చక బృందం, వేద పండితులు, పారాయనీకులు, అత్యంత వైభవంగా నిర్వహించిరి. ఈ వేడుకల లో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఆలయ ఈవో ఏ.భాస్కరరావు, ఉప కార్య నిర్వహణఅధికారి, సహాయ కార్య నిర్వహణ అధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.

# యాదాద్రి ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు

### గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : నారసింహుని జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని బుధవారం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి శతఘటాభిషేకం ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు,స్థానికులు అధిక సంఖ్యలో యాదాద్రి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ చేశారు.నారసింహుని జన్మనక్షత్రం సందర్భంగా శత కలశాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి శత కలశాలలోని జలాలకు ప్రత్యేక పూజలు చేసి పాలు,పెరుగు తో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ నరసింహునికి అష్టోత్తర శత ఘటాభిషేకం ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వామి వారి అష్టోత్తర శతఘటాభిషేకం పూజలో స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. యాదాద్రి ఆలయంతోపాటు అనుబంధ ఆలయంలో కూడా యధావిధిగా ఉత్సవాలు నిర్వహణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాస్కర్ రావు, డీఈఓ డి.భాస్కర్ శర్మ,ఆలయ సిబ్బంది, స్థానికులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని గిరిప్రదక్షిణ చేశారు.



# కొండపైన సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట దేవస్థానం కొండపైన బుధవారం తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ వారు గుండె సిపిఆర్ చేయడంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సిపిఆర్ కు సంబంధించిన నిపుణులు మాట్లాడుతూ ఎవరికైనా అకస్మాత్తుగా గుండెపోటు వస్తే సిపిఆర్ ఎలా చేయాలో వివరించారు. గుండెపోటుకు గురైన మనిషిని తిరిగి సాధారణ స్థితికి తీసుకురావడానికి సిపిఆర్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గుండెపోటు వచ్చిన వెంటనే అప్రమత్తమై ఈ సిపిఆర్‌ను చేయాలని అన్నారు. ఈ సి పిఆర్‌తో అనేక ప్రాణాలను కాపాడవచ్చు అని వారు వివరించారు. సిపిఆర్ ను ఎలా చేయాలో వారు స్వయంగా చూపించి అక్కడున్న వారికి అవగాహన కల్పించారు. సిపిఆర్‌ను ఏ విధంగా చేయాలి అనే విషయాన్ని క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమం లో ఎస్‌పిఎఫ్ సిబ్బంది, హెూం గార్డ్ సిబ్బంది, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్ ఇన్స్‌పెక్టర్ కె.శేషగిరి రావు, విజయ్, హరీష్, ఈశ్వర్ ఎంపిహెచ్ఏ(ఎం) ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా తెలంగాణ ఫైర్ డిపార్ట్‌మెంట్ వారు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం యాదగిరిగుట్ట కొండపైన ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అధికారులు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మంటలు చెలరేగిన సమయంలో ఏ విధంగా వాటిని ఆర్పాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. ఎలాంటి నష్టం జరగకుండా మంటలు లేనప్పుడు వాటిని పూర్తిస్థాయిలో అదుపు చేయవచ్చు అనే అంశాన్ని ఈ మాక్ డ్రిల్‌లో సూచించారు. ఈ యొక్క ఫైర్ మాక్ డ్రిల్‌లో ఎస్‌పిఎఫ్ సిబ్బంది, హెూం గార్డ్ సిబ్బంది, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్ ఇన్స్‌పెక్టర్ కె.శేషగిరి రావు, డిఎఫ్ఓ మధుసుధన్ రావు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కట్టెబోయిన విజయ్ కుమార్ యాదవ్

గుర్రపోడ్, మేజర్‌న్యూస్ : నల్గొండ పోలీస్ ఆడిటోరియం కన్వెన్షన్ నందు గుర్రంపోడ్ మండలం చేపూర్ గ్రామ వాస్తవ్యులు జానపాటి వెంకటయ్య - మంగమ్మ కుమారుడు నాగరాజు యాదవ్ - ప్రత్యూషల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ గుర్రంపోడ్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ జానపాటి శంకర్ యాదవ్ వీరితో పాటుజానపాటి శ్రీనివాసులు యాదవ్, పుట్టపాక యాదయ్య యాదవ్, కిలారి మారయ్య యాదవ్, జానపాటి సోమయ్య యాదవ్, కట్టెబోయిన అఖిల్ యాదవ్ పాల్గొన్నారు.

# బహుజనులు రాజ్యాధికారం సాధించేందుకు కృషి చేయాలి

### – మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పురుషోత్తం పటేల్

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్ న్యూస్ః రాష్ట్రంలో బహుజనులు రాజ్యాధికారం సాధించేందుకు కృషి చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అపెక్స్ కన్వీనర్ సర్దార్ పురుషోత్తం పటేల్ అన్నారు. బుధవారం పట్టణంలోని టౌన్ హాల్‌లో మున్నూరు కాపు సంఘం కో ఆర్డినేటర్ మాజీ ఎంపిపి పాలేటి రామారావు అధ్యక్షతన మున్నూరుకాపు సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మున్నూరు కాపుల ప్రాధాన్యతను తగ్గించేందుకు కుట్ర జరుగుతుందన్నారు. 2014 ఎన్నికల ముందు తెలంగాణలో మున్నూరుకాపులు 28 లక్షల మంది ఉండగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనలో కేవలం 13 లక్షల మందిని మాత్రమే చూపెట్టి కాపులను అణచివేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజనుల రాజ్యాధికారమే మున్నూరుకాపుల లక్ష్యమన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.త్వరలో జరగనున్న టీచర్స్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బహుజనులందరూ పూల రవీందర్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో రాజ్యాధికారమే లక్ష్యంగా బడుగు, బలహీనవర్గాల ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బహుజనులందరూ నిరంతరం పోరాటం చేశారన్నారు.రాజ్యాధికార ప్రయత్నంలో రెండో వర్గంగా ఉన్న మున్నూరుకాపులను బలహీన పరిచేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నా యి అన్నారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు బత్తుల సిద్దేశ్వర్,పర్వతపు సతీష్, కోల నాగేశ్వరరావు,ఆకుల రాము,కాల్వ శ్రీనివాస రావు,ధూళిపాళ శ్రీనివాస్,రామిశెట్టి రాము, రాయల వెంకటేశ్వర్లు,కాల్వ పెద్ద వెంకటేశ్వరరావు, కొట్టు శేఖర్, కొట్టు మోహన్‌రావు,కొట్టు లక్ష్మి నారాయణబాబు, మేకల సైదయ్య,వెంకన్న,బండి నాగేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

# మానవ జీవితంలో సైన్స్ ఎంతో గొప్పది

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్ న్యూస్ః మానవ జీవితంలో సైన్స్ ఎంతో గొప్పదని సూర్యాపేట జిల్లా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు పి.వి దుర్గాప్రసాద్ అన్నారు.ఈ నెల 28న జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని సైన్స్ వారోత్సవాలలో భాగంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పట్టణంలోని ఎండిఆర్,చైతన్య పాఠశాలల్లో జీవ పరిణామ ఆవశ్యకతను ఆయన విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో యుగాల నుండి వస్తున్న మార్పులు అన్నింటికి కూడా సైన్సే కారణమని విద్యార్థులకు తెలియజేశారు.జీవం ఎన్నో ఏళ్ల కిందట ఏర్పడిందని అది తదనంతరం పరిణామం చెందుతూ ఉన్నత క్రమానికి చేరుకున్నదని తెలియజేశారు.ప్రతిరంగంలో సైన్స్‌యొక్క పాత్ర ఎంతో గొప్పదని దానిని వినియోగించుకుని విద్యార్థులు సైన్స్ థృక్పథాన్ని పెంపొందించు కోవాలని తెలిపారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా జె.వి.వి ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు, హెచ్ఎం నలబోలు భూపాల్‌రెడ్డి, పి.వెంకటరమణ రావు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పురుగుమందుల వాడకం పై రైతులకు అవగాహన

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మండలంలోని దిర్శించర్ల గ్రామంలోబుధవారం ఇన్సెక్టీ సైడ్స్ ఇండియా లిమిటెడ్ వారు పురుగుమందుల వాడే విధానంపై రైతులకు అవగాహన కల్పించుటకు స్టీవార్డుషిప్ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఈ కె.ఉపేందర్ మాట్లాడుతూ పురుగు మందులు పొలంలో స్ప్రేచేయు విధానం గురించి తీసు కోవా ల్సిన జాగ్రత్తలు,పురుగు మందులు స్ప్రే చేయుటనప్పుడు ధరించవలసిన వస్తువులు, మందు కలిపే విధానం,మందు స్ప్రే చేయున ప్పుడు,చేయకూడని పనుల గురించి రైతులకు అవగాహన కల్పించారు.పురుగు మందులు వాడే విధానం గురించి అవగాహన కల్పించినందుకు పలువురు రైతులు హర్షంవ్యక్తం చేశారు. కార్యక్రమంలో కంపెనీప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులకు క్వింటాకు రూ.25వేలు ఇవ్వాలి

చింతలపాలెం,మేజర్‌న్యూస్ః మిర్చి రైతులకు క్వింటాలకు రూ.25 వేలు ఇవ్వాలని రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్చి రైతులకు క్వింటాలకు రూ.25వేలు ఇవ్వాలని మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్ సురేందర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్చి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు రాక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మిర్చి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు ప్రైవేట్ గిడ్డంగులలో మిర్చిని నిల్వ చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో మిర్చి రైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, ఇప్పటికే ఖమ్మం జిల్లాలో పలువురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా రన్నారు.మృతి చెందిన ప్రతి రైతుకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వానిన డిమాండ్ చేశారు.ప్రైవేట్ గోదాములు ఆశ్రయిస్తు న్న రైతులకు గత ఏడాది బస్తాకు రూ.160లు ఉండగా,ఈఏడాది ఒకేసారికి కిరాయి రూ.210కు పెంచడంతో రైతులు మరింత ఇబ్బందులకు గురవు తున్నారన్నారు.వెంటనే గోదాముల కిరాయి తగ్గించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కందుల సుందర మల్లేశ్వర్‌రెడ్డి,వట్టెపు సైదులు,జంగాల పుల్లయ్య, యరబోలు గోవిందరెడ్డి,షేక్ జానిమియా, వెంకన్న ,మబ్బులు, మంగయ్య, భాస్కర్‌రెడ్డి, థామస్, రైతులు పాల్గొన్నారు.

# నిక్షయ్ శివర్ క్యాంపు

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని మంగాపురం గ్రామంలో నిక్షయ్ శివర్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వి.నరేష్ మాట్లాడుతూ బి.రహిత తెలంగాణగా మార్చడమే నిక్షయ్ శివర్ కార్యక్రమం ఉద్దేశమన్నారు. టి.బి అనుమానిత లక్షణాలు వారందరికి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.40 మందికి తెమడ పరీక్షలతో పాటు హెచ్‌వి,బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ శారద, సూపర్‌వైజర్ అంజయ్యగౌడ్, అశోక్, ఉపేందర్, పంచాయతీ కార్యదర్శి సుమిత్ర, మమత, సరస్వతీ,రాజకుమారి,విజయ్‌కుమార్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ జయంతి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో బజరంగ్దళ్ ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్త గుండ్లపల్లి నుండి నగర వీధుల గుండా పాత గుండ్లపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సుమారు 200 మంది యువకులు పాల్గొన్నారు. చత్రపతి శివాజీ యొక్క ఆశయ సాధనకు హిందూ ధర్మం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు రాఘవుల సాయి, కిరణ్, బజరంగ్దళ్ పట్టణ అధ్యక్షులు కంసాని హరీష్, దూసరి ప్రవీణ్, నారా భానుచందర్, వెలిశాల మహేష్, ఎర్ర ఉపేందర్ రెడ్డి, శివరాత్రి శ్రీశైలం, బిజెపి జిల్లా కార్యదర్శి, పట్టణ బిజెపి అధ్యక్షులు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని పురస్కరించుకోని చింతపల్లి



మండల కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ, శోభాయాత్రను శివాలయం నుండి ఎక్స్ రోడ్ వరకు భారీ బైక్‌ర్యాలీ, శోభాయత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా మండల అధ్యక్షుడు నాగేష్, బజరంగ్దళ్ కార్యకర్తలు మాట్లాడుతూ ప్రతి పౌరుడు ముందుగా దేశ భద్రతకు పాటు పడుతూ దేశ హితం కోసం ముందు కెళ్లాలన్నారు. యువత చెడు మార్గంలో కాకుండా హిందూ సమాజం ఉద్ధరణ కోసం పాటుపడుతూ, సంస్కృతి సాంప్రాదాయాలను గౌరవించాలని అన్నారు. ముస్లిం రాజ పరిపాలనలో హిందువుల పట్ల నిరంకుశంగా మత మార్పిడి కొనసాగుతున్న సందర్భంగా హిందూ సామ్రాజ్య విస్తరణపై ఛత్రపతి శివాజీ చూపిన చోరువతో నేటి దేశం హిందూ దేశంగా కొనసాగుతుందన్నారు. తన తల్లి జీజీయ బాయి స్ఫూర్తితో హిందువుల ఐక్యత, విస్తరణ కోసం బీకర మైన యుద్ధాలు చేసి ముస్లింల రాజుల నుంచి హిందువులను కాపాడిన ఘనత శివాజీదే అన్నారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, హిందూ అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** పట్టణంలో ఛతప్రతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో బుధవారం ఛత్రపతి



శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యూత్ సభ్యులు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. శివాజీ మొగల్‌ల సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి హిందూ సామ్రాజ్యాన్ని గెలిపించిన మరాఠ యోధుడని కొనియాడారు. చత్రపతి శివాజీ పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. యువత శివాజీ జీవితచరిత్రను స్ఫూర్తిగా తీసుకుని హిందూవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో దేవిరెడ్డి నాగిరెడ్డి, కాల్వ సైదులు, జింకల భాస్కర్,సరికొప్పుల నాగేశ్వరరావు, ఉప్పెల్లి ప్రవీణ్, కొణతం నాగిరెడ్డి, యడవెల్లి అరుణ్, అబంటి నాగేశ్వరరావు,కాలం నాగయ్య,రాజేష్‌రెడ్డి, శంకర్‌రెడ్డి,వీరబాబు,తాళ్లూరి రమేష్,కాంపెల్లి నారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి, ఉరిమళ్ల రాంమ్మూర్తి, మెట్టు శ్రీను, శ్రీనివాసరెడ్డి, శేఖర్,నరీనాయక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి వితరణ

## శాంతినగర్ జెడ్పి ఉన్నత పాఠశాలకు 20 కుర్చీలు బహూకరణ

కోదాడ, మేజర్‌న్యూస్ : జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు తన వితరణను చాటుకున్నారు. అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్ జెడ్పి ఉన్నత పాఠశాలకు 15, వేల రూపాయలు విలువ చేసే కుర్చీలను మంగళవారం పాఠశాల కు వెళ్లి ఉపాధ్యాయులకు అందజేసి తన ధాతుత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వంగవీటి రామారావు మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన ఏ సహాయమైనా చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని, విద్యార్థులు కష్టపడి చదువుకొని అభివృద్ధిలోకి రావాలని కోరారు. మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మా రెడ్డి ల సహకారంతో పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కుర్చీలు భావకరించిన వంగవీటి రామారావును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుంపుల గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకు

# కిటికీలు బహుకరించిన తూమాటి సురేష్ రెడ్డి

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడలోని శ్రీమన్నారాయణ కాలనీకి చెందిన జంతువు ప్రేమికుడు తూమాటి సురేష్ రెడ్డి తన కుక్క వైద్యం నిమిత్తం పట్టణ ప్రాంతీయ పశువైద్యశాలకు వెళ్ళినప్పుడు పుచ్చిపోయి,పగిలిన కిటికీ రెక్కలు, దాని ద్వారా వచ్చే వర్షం నీరు, రికార్డుల భద్రతకు పడుతున్న అవస్థలు గమనించారు. నోరు లేని మూగజీవాలకు సేవలు అందిస్తున్న పశువైద్యశాలకు తాను సైతం కొంత చేయూతనివ్వాలని భావించి అసిస్టెంట్ డైరెక్టర్ డా.పి.పెంటయ్యని సంప్రదించి పాడైన కిటికీ స్థానములో కిటికీ ఏర్పాటుచేస్తానని మాట ఇచ్చి13 వేల రూపాయలు వెచ్చించి నూతన కిటికీ ఏర్పాటు చేయించినట్లు మంగళవారం పశువైద్యాధికారి పెంటయ్య తెలిపారు. ఈ సందర్భంగా దాత సురేష్ రెడ్డిని అభినందించారు.

# ఈనెల 16న ఎన్నుకున్న జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎన్నిక చెల్లదు

కోదాడ, మేజర్‌న్యూస్ : ఈనెల 16న కబడ్డీ అసోసియేషన్ అడ హాక్ కమిటీకి సంబంధం లేకుండా ఎన్నుకున్న సూర్యపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ను రద్దుచేస్తూ జిల్లా అడ హాక్ కమిటీ చైర్మన్ భూలోక రావు నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కబడ్డీ అసోసియేషన్ కోదాడ అధ్యక్షులు ఎస్ కే బాగ్దాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ క్రీడాకారులు కాని వారిని కబడ్డీతో సంబంధం లేని వ్యక్తులను జిల్లా, మండల అధ్యక్ష కార్యదర్శులుగా ఈనెల 16న ఎన్నుకున్న కమిటీలు అన్ని రద్దు చేసినట్లు తెలుపుడంతోపాటు సూర్యాపేట జిల్లాలో అన్ని కబడ్డీ కార్యకలాపాల నిర్వహణ కోసం అడ హాక్ కమిటీ పనిచేస్తుందని తెలిపారు. నిజమైన జిల్లా క్రీడాకారులకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి కమిటీలు రద్దు చేసిన భూలోకరావుకు రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ పెద్దలందరికీ కబడ్డీ క్రీడాకారులు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ గౌరవాన్ని భంగపరిచేలా ప్రవర్తించి అసోసియేషన్ నియమావళిని ఉల్లంఘించిన వ్యక్తులను అసోసియేషన్ నుంచి బహిష్కరించాలని కబడ్డీ జిల్లా క్రీడాకారులందరూ కోరుకుంటున్నట్లు తెలిపారు.

# పాఠశాలల మధ్య భాగస్వామ్యం, సమన్వయం ఉండాలి

## కోదాడ మండల విద్యాధికారి ఎండి.సలీం షరీఫ్

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని జిల్లా పరిష త్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు తెలంగాణ మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ను బుధవారం కోదాడ ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా సందర్శించారు. కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి ఎండి.సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడుతూ పట్టణంలో ఉన్న పాఠశాలలో సందర్శన భాగస్వామ్యం సమన్వయం పునర్వ్యవస్థీకరణ వ్యూహంలో భాగంగా ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం తెలియజేశారు. ఆయా పాఠశాలల్లో విద్యా విధానం, తరగతి గదులు, బోధనా పద్ధతులు, విద్యాసామర్థ్యాలు, పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలు, లైబ్రరీ, సైన్స్ ల్యాబ్, ఆట స్థలము, విద్యార్థుల ప్రవర్తన, క్రమశిక్షణ, విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రత్యేకతలను ప్రత్యక్షంగా సందర్శించి, విద్యార్థులు ఉపాధ్యాయులతో ఇంటరాక్షన్ ద్వారా తెలుసుకోవడం ఉపయోగకరమైన కార్యక్రమాన్ని స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ కోసం మెరుగైన విధానాలు రూపకల్పనకు దారితీస్తుందని అభిప్రాయపడినారు. ఈ కార్యక్రమం నిర్వహణలో టి.జి.ఎంఆర్ఎస్ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.మాధురి బాయ్స్ హై స్కూల్ ఉపాధ్యాయులు పద్మావతి, పద్మ, సరిత, బడుగుల సైదులు, బాలస్వామి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల రమేష్‌కు ఘనంగా సన్మానం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమము విజయవంతంగా ముగిసిన సందర్భంగా, రాష్ట్ర బాడి ఆధ్వర్యంలో చురుకుగా పాల్గొన్న వారికి, అడహక్ నెంబర్ కాకపోయినా ఎక్కువ సభ్యత్వాలు చేసినందుకు చాలామందిని సత్కరించారు. అందులో భాగంగా దేవర కొండ నియోజకవర్గం నుండి వుప్పల రమేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ఇంచార్జ్ బక్కిని నరసింహులు, పోలీట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్, క్రమశిక్షణ సంఘం సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, నల్లగొండ పార్లమెంటు ఇంచార్జ్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ నందు తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదులో దేవరకొండ నియోజకవర్గంలో అత్యధికంగా సభ్యత నమోదు చేయించిన తెలుగుదేశం పార్టీ మాజీ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్యని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మాజీ రాష్ట్ర అధ్యక్షుడు భక్కని నర్సింహులు ఆయనని కలిసి సన్మానం చేసినారు. ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయం అన్నారు. చింతపల్లి మండల సీనియర్ నాయకుడు పొట్టబత్తుల. విజయ్ కుమార్ (డాక్టర్), చింతపల్లి మండల సీనియర్ నాయకులు దోటీ సంతోష్, పి.ఏ.పల్లి మండల మాజీ అధ్యక్షుడు సీత సీతారాముల యాదవ్, నేరేడుగొమ్ము మండల సీనియర్ నాయకుడు బోడ దనయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట యస్ఈ సర్కిల్ విద్యుత్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : సూర్యాపేట పట్టణంలోని జమ్మిగడ్డ యస్ఈ విద్యుత్ సర్కిల్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో ప్రతిరోజు ఎంత విద్యుత్ వినియోగిస్తున్నారు, ఎంత లోడ్ వాడుతున్నారు అని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 33/11 కెవి సబ్‌స్టేషన్లు 97, 132/33 కెవి సబ్‌స్టేషన్లు 9, 220/132 కెవి సబ్‌స్టేషన్ 1, 400/220 కెవి సబ్‌స్టేషన్ 1 ల ద్వారా విద్యుత్ సరఫరా చేస్తున్నామని అధికారులు కలెక్టర్‌కి వివరించారు. వచ్చే వేసవి దృష్ట్యా వ్యవసాయ రంగానికి, నిర్మాణ, గృహ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం జరగకుండా సరఫరా చేసేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. తదుపరి సబ్‌స్టేషన్‌లోని పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ లోడ్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో యస్ఈబి ఫ్రాంక్లిన్, డిఈ టెక్నికల్ దాలి నాయుడు, ఎడిఈ కమర్షియల్ పి అశోక్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ హయాంలోనే పెద్దగట్టు ప్రాంత అభివృద్ధి



## ఎమ్మెల్సీ కవిత

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : పెద్దగట్టు ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలలోనే అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి సమీపంలో జరుగుతున్న జాతరలో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరిగే రెండో పెద్ద జాతర పెద్దగట్టు జాతర అని కవిత పేర్కొన్నారు. గత తెలంగాణ ప్రభుత్వంలో పెద్దగట్టు అభివృద్ధికి 14 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతరకు లక్షలాది మంది భక్తులు హాజరవుతున్నారని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయడం అభినంద నీయమన్నారు. జాతరలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవితకు యాదవ సంఘాలు, టిఆర్ఎస్ నేతలు, నల్గొండ జిల్లా మహిళా నాయకురాలు ఘన స్వాగతం పలికారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్సీ కవితను సన్మానించి జ్ఞాపకం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవితను కలిసిన వారిలో నల్గొండ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మి, మామిడి పద్మ, కొంద్ర స్వరూప, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఫ్యామిలీ బలం




నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఫ్యామిలీ బలం కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య ఎంతో ఉత్సంగా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు గేమ్స్ నిర్వహించారు. అనంతరం తల్లిదండ్రులకు పాఠశాల యజమాన్యం బహుమతులు అందించారు. ఈ కార్యక్ర మంలో చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్లు శ్రీవిద్య, నాగేంద్ర, డీజీఎం సుధాకర్, ఆర్ఐ సుజిత, శ్రీ చైతన్య కోఆర్డినేటర్ జయరాజ్, ఎంఎన్ఆర్, నాగేంద్ర, ప్రిన్సిపాల్ శేషుబాబు, దీని శేఖర్ వర్మ, సాయి రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి సాగునీరు అందించేందుకు విడతలవారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలి

## దాస్‌తండ వద్ద ఎస్ఆర్ఎస్‌పి డిబియం71ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్

సూర్యాపేట రూరల్, మేజర్‌న్యూస్ ః ఎస్ఆర్ఎస్‌పి పరిధిలోని వ్యవసాయ భూములకు విడతల వారీగా సాగునీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట మండలం, దాస్‌తండ వద్ద ఉన్న ఎస్ఆర్ఎస్‌పి డిబియమ్ 71 ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎక్కడెక్కడ సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడతారో ఆ ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలకు ప్రాధాన్యతనిస్తూ సాగునీరు సరఫరా చేయాలని సూచించారు. మొదటి మూడు రోజులు ఆత్మకూరు, సూర్యాపేట, చివ్వెంల మండలాలకు అలాగే తదుపరి మూడు రోజులు మోతె, పెన్‌పహాడ్, నడిగూడెం, మునగాల మండలాల పరిధిలోని భూములకి సాగునీరు అందించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. డిబియమ్ 22 ద్వారా మోతె మండలానికి సాగునీరు సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల సిఈ రమేష్‌బాబు, యస్ఈ శివధర్మతేజ, ఈఈ శ్రీనివాసరావు, డిఈ రమేష్, ఏఈలు ఉదయ్, లింగయ్య, పాండు, సిబ్బంది పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాలలో

# తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



*నల్గొండ జిల్లా బ్యూరో*

మిర్యాలగూడ మున్సిపాలిటీతో పాటు, గ్రామీణ ప్రాంతంలో వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మిర్యాలగూడ మున్సిపల్ అధికారులు, ఎంపీడీవోను ఆదేశించారు. బుధవారం ఆమె మిర్యాలగూడ ఎంపీడీవో కార్యాలయంలో తాగునీటి సరఫరా పై ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డివిజన్ వారిగా తాగునీటి పథకాలు, వనరులు, బోర్లు, నల్ల కనెక్షన్లు, మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న తాగునీరు, మరమ్మతులు ,వేసవి కార్యాచరణ ప్రణాళిక తదితర అంశాల పై అడిగి తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ పట్టణ ప్రాంత వార్డులలో ఎలాంటి తాగునీటి కొరత లేకుండా చర్య తీసుకోవాలని అన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే తక్షణమే పరిష్కరించాలని ,వారి స్థాయిలో పరిష్కారం కానివి వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు. తాగునీటి సరఫరాకై పంపులకు వినియోగిస్తున్న విద్యుత్తు వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు తాగునీటి పరిస్థితిని సమీక్షించాలని, మున్సిపల్ కమిషనర్ను, ఎంపీడీవోను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో డంపింగ్ యార్డ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శర్మ, ఈఈ వెంకన్న, అసిస్టెంట్ ఇంజనీర్ మౌనిక ఉన్నారు.

# నీటి సరఫరా వ్యవస్థను నిత్యం పర్యవేక్షించాలి

## - కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : రానున్న వేసవి సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగానే ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో మంచి నీటి సరఫరా పై మిషన్ భగీరథ ఎస్ఈ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. మంచి నీటి సరఫరా పరిస్థితిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లడుతూ జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకితభావంతో పని చేయాలని, నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత ఏడాది జిల్లాలో ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారని. ఈ ఏడాది కూడా వేసవి సీజన్ ముగిసేంత వరకు అదే స్ఫూర్తితో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. త్రాగు నీటి సరఫరా నిమిత్తం మిషన్ భగీధర ద్వారా అందుబాటులో ఉన్న నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ఏదైనా నివాస ప్రాంతంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు గమనించిన వెంటనే, ముందస్తుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. అన్ని గ్రామాలలో ఉన్న చేతి పంపులు, సింగల్ ఫేస్ మోటర్లు, త్రీఫేస్ మోటర్లు, ఓపెన్ వెల్స్ అన్నీ కూడా పనిచేయునట్లు చూసుకోవలసిన బాధ్యత పంచాయతీ సెక్రటరీలకు ఎంపీలకు ఉన్నదని చెప్పడం జరిగినది. గ్రామాలలో దాహార్తి సమస్య ఏర్పడకుండా సత్వరమే పనులు జరిపించాలన్నారు. తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చేపడుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే గ్రామ పంచాయతీలకు చెందిన ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. అవసరం అయితే పక్క గ్రామపంచాయతీకి చెందిన ట్యాంకర్‌ను కూడా వినియోగించుకోవాలని సూచించారు. నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించేలా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు వారం వారం క్రమం తప్పకుండా మండలాల్లో పర్యటిస్తూ పర్యవేక్షణ జరిపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో అన్ని మండలాల్లో ఎంపిడిఓలు, ఎంపిఓలతో కూడిన క్లస్టర్ బృందాలు నిరంతరం నీటి సరఫరాను పర్యవేక్షణ చేయాలన్నారు. నీటి ఎద్దడి నెలకొనేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలలో ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటిని సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందిచ లన్నారు.వేసవి సీజన్లో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే, తక్షణమే స్పందించి చర్యలు చేపట్టేవిధంగా అధికారులను, క్షేత్ర స్థాయిలో సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలన్నారు అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ మండలాల వారిగా ఎం.పి.డి.ఓ, ఎం.పి. ఓ, మున్సిపల్ కమిషనర్లు, ఏఈలను గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సమీక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఎక్కడ కూడా నీటి సమస్య రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ఫిబ్రవరి1న యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకున్నామని, దానికి అనుగుణంగా పనిచేయాలని, గత ఏడాది వేసవి కాలంలో ఏ సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామో దానికంటే ఎక్కువ రీతిలో క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. అవసరమైన చోట కొన్ని బోర్లు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమం చీఫ్ ఇంజనీర్ లలిత, జడ్పీ సీఈఓ శోభారాణి, మిషన్ భగీరథ ఎస్ఈ కృష్ణయ్య, ఈ ఈ కరుణాకరన్ ఈఈ లక్ష్మీనారాయణ, డీపీవో సునంద, డిఇలు, డిఎల్‌పిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడిఓలు, యంపిఓలు, ఏఈలు, శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బిల్లులు రాక... అప్పులకు వడ్డీలు కట్టలేక



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండుతున్న కార్మికులకు పూర్తిస్థాయిలో బిల్లులు రాకపోవడంతో ఎనిమిది నెలలుగా తీవ్రమైన ఇబ్బందులకు గురతున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు పొనుగోటి అంజన్ రావు మోడల్ స్కూల్ ను సందర్శించి మధ్యాహ్నం భోజనం వండుతున్న కార్మికులతో మాట్లాడారు. ఎనిమిది నెలల పేరుతో రెండు లక్షల పైచిలుకు డబ్బులు మాత్రమే వచ్చిందని అవి గుడ్లకు కూడా సరిపోవని కార్మికులు అంజన్ రావు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు డబ్బులు అప్పులు తెచ్చి వాటికి మిత్తి కట్టలేక మరింత అప్పుల పాలవుతున్నట్లు వారు ఆయనకు వివరించారు. వంట చేయడానికి సరైన త్రాగునీరు లేక ఇబ్బందులకు గురవుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్న గాని ఏ ఒక్క రోజు వంట ఆపలేదని వారు వివరించారు. అనంతరం అంజన్ రావు మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్‌కి చరవాణి ద్వారా మాట్లాడి మధ్యాహ్నం భోజన కార్మికుల బిల్లుల విషయానికి సంబంధించి రెండు రోజుల్లో పూర్తిగా సమాచారం ఇవ్వాలని ఆయన ఆదేశించారు. అనంతరం ప్రిన్సిపాల్ స్వరూప రాణిని బిల్లుల విషయానికి సంబంధించి సమాచారాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల్లో వారి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. బిల్లుల విషయానికి సంబంధించి పూర్తిస్థాయి న్యాయం చేస్తానని అంజన్ రావు భోజన కార్మికులకు హామీ ఇచ్చారు.